

# నవభూమి వరంగల్

అనుబంధం

29 మార్చి ,2025 శనివారం పేజీలు:6

www.epaper.navabhoomi.in

ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ను

# వేగవంతం చేయాలి

- ఉమ్మడి వరంగల్ జిల్లాల ఇన్చార్జ్,రాష్ట్ర మంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు
- మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం
- ఏగ్రామంలో తాగునీటి సమస్య రావొద్దు





**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 28** పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతంచేయాలని బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, అటవీదేవాదాయశాఖమంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈసమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయినఇండ్లవివరాలనుహౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలన్నారు అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆఇండ్లను పూర్తి చేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్ది దారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు.వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు ,హ్యాండ్ పంప్ల నుతక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు.వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆతర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందు బాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు..ఈఆసుపత్రి అందు బాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆతర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించిన సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టి పరిస్థితుల్లో వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు.ఈసమావేశంలో ఉమ్మడి వరంగల్లోని పలు నియోజక వర్గ శాసన సభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, రెడ్డి, మామీడాల. యశస్విని రెడ్డి, దొంతి.మాధవరెడ్డి,నాగరాజు,మురళీనాయక్ రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరెడ్డి, ఎమ్మెల్సీ బసవ రాజు.సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్యకార్య దర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య పట్ల

# సీఎం కపట ప్రేమ

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్



**మహబూబాబాద్ టౌన్ మార్చి 28, నవభూమి:** ప్రభుత్వ విద్యారంగం పట్ల ముఖ్యమంత్రి వ్యాఖ్యలు మాటలు కోటలు దాటుతున్నాయి కానీ ఆచరణ గడప దాటడం లేదన్న సామెతను గుర్తు చేస్తున్నాయని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అన్నారు.ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ, పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా, అవి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా విద్యార్థుల సంఖ్య, విద్యా నాణ్యత ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని, అందులో సగం అంటే 7 శాతం మాత్రమే కేటాయిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మాటల్లో మాత్రమే విద్యారంగం పై ప్రేమను ఒలకబోస్తూ, ఆచరణలో చిత్తశుద్ధి చూపాలని హితవు పలికారు. ప్రైవేట్ విద్యా సంస్థలను నిర్వహిస్తూ, ప్రైవేట్ విద్యను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య బలోపేతం గురించి మాట్లాడడం వల్ల ఏం ప్రయోజనమని ఆయన ప్రశ్నించారు.ప్రాథమిక పాఠశాలల్లో 5 తరగతులలో 18 సబ్జెక్టులను ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు బోధించడమే విద్యా ప్రమాణాలు సాధించలేకపోవడానికి ప్రధాన కారణమని ఆయన అన్నారు. ఇది ముఖ్యమంత్రికి తెలియదా? దీన్ని తెలుసుకోవడానికి చర్చలు, పరిశోధనలు అవసరమా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా ప్రభుత్వ లెక్కల ప్రకారం మంజూరు చేయాల్సిన డీఏ, పీఆర్సీలను ఇవ్వకుండా, నెల జీతాలు ఇవ్వడమే గొప్పగా చెప్పుకోవడం, అది కూడా ఒకటో తేదీన ఇవ్వడం మహాఘనతగా ప్రచారం చేసుకోవడాన్ని తాము ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలతోనే ఎన్నికల్లో పాల్గొనగలరా అని ఆయన సీఎంను ప్రశ్నించారు.విద్యారంగంపై ముఖ్యమంత్రి మాటల్లో చిత్తశుద్ధి ఉంటే, రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేసి, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల పిల్లలందరినీ ఒకే బడిలో చదివించాలని ఆయన సూచించారు. అలా చేస్తే ప్రభుత్వ బడులు వాటంతట అవే బాగుపడతాయని, చేయాల్సిన పనులు చేయకుండా మొసలి కన్నీరు కారిస్తే మార్పు రాదని ఆయన అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, వివిధ మండలాల బాధ్యులు విద్యాసాగర్, లింగారెడ్డి, ఏ. గోవర్ధన్, కార్తీక్, మోహన్, మురళి పాల్గొన్నారు.

# లంబాడిల ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వాలి



2

# గిరిజనుల జోలికి వస్తే ఊరుకోం



2

## రాజీవ్ యువ వికాసం: ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్ నమోదు

**మహబూబాబాద్ టౌన్ మార్చి 28,నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్, పార్శీ) వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థిక పురోగతిని పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకంను ప్రకటించింది. ఈ పథకం కింద మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందించేందుకు ప్రణాళిక ఆమోదం పొందింది.మహబూబాబాద్ జిల్లాలో అర్హత, ఆసక్తి కలిగిన వారు ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ %జ్ఞూుం:7/్ౖరశీఎఎంఅవఱ.ఎౌన్ర.్ౖరశీజ.అఅ% ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి బి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కోసం ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరానికి 1,50,000, పట్టణ ప్రాంతాల్లో 2,00,000గా నిర్ణయించారు. రేషన్ కార్డు వివరాలు దరఖాస్తులో ఇవ్వాలి, లేనిచో మీసేవ ద్వారా ఆదాయ ధృవీకరణ పత్రం సమర్పించాలి. వయసు పరిమితి వ్యవసాయేతర పథకాలకు 21-55 సంవత్సరాలు, వ్యవసాయ రంగాలకు 21-60 సంవత్సరాలుగా ఉంది. అవసరమైన పత్రాల్లో ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా పథకాలకు), పట్టాదార్ పాస్‌బుక్ (వ్యవసాయ పథకాలకు), సదరం సర్టిఫికేట్ (పిడబ్ల్యుడి లకు), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, సమూహ ధృవీకరణ పత్రం ఉన్నాయి.ఐదేళ్లలో ఒక కుటుంబం ఒక స్వయం ఉపాధి పథకానికి మాత్రమే అర్హమవుతుంది. మొదటిసారి ఈ ఎస్ ఎస్ పొందే వారు, మహిళలు (కనీసం 25%), వైకల్యం ఉన్నవారు (కనీసం 5%), తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఎస్సీ సబ్ వర్గీకరణ ఉద్యమ సభ్యులు, నైపుణ్యాలు కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అర్హులు ఓబీఎంఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేసి, దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసి, పత్రాలతో గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీఓ కార్యాలయంలో లేదా పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలి. ఆన్‌లైన్ నమోదుకు సహాయంగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేస్తారు. లబ్ధిదారులు తమకు నచ్చిన లాభసాటి స్కీమ్‌ను ఎంచుకోవచ్చు. నమోదు ప్రక్రియ ఏప్రిల్ 5, 2025 వరకు అందుబాటులో ఉంటుంది. గత ఐదేళ్లలో మైనారిటీ కార్పొరేషన్ లేదా ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందిన వారు, వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులు.

## ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ కార్యాలయంలో వాహన వేలం

**మహబూబాబాద్ టౌన్ మార్చి 28, నవభూమి:** సీడీపీఓ, ఐసీడీఎస్ ప్రాజెక్టు మహబూబాబాద్ కార్యాలయం నుంచి 1998 సంవత్సరానికి చెందిన ప్రభుత్వ వాహనం (జీపు), నంబర్ ఏపీ36ఈ 6254ను బహిరంగ వేలం వేయనున్నట్లు ప్రకటించారు. ఈ వాహనం మార్కెట్ విలువ ఆర్టీఓ మహబూబాబాద్ వారి ధర నిర్ధారణ ప్రకారం రూ. 29,000గా నిర్ణయించబడింది.ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 2, 2025న ఉదయం 11:30 గంటలకు సీడీపీఓ, ఐసీడీఎస్ ప్రాజెక్టు మహబూబాబాద్ కార్యాలయంలో జరిగే వేలంలో పాల్గొనవచ్చని సీడీపీఓ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9642174243, 9494249940, 9618699815 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

## తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన

**మహాముత్తారం మార్చి28 నవభూమి:** మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో జిల్లా కలెక్టర్ మరియు డిపిఆర్ఓ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం వారిచే ప్రభుత్వ పథకాలు, వడదెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్ కు దూరంగా ఉండాలనే విషయాలపై కళాకారులు ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సెగ్గం శిరీష, ఒనపాకల కుమార్, కవి గాయకులు చీకట్ల శంకర్, కమ్మల ప్రవీణ్, ఆత్మకూరి మహేందర్, చిలుమల మధుబాబు, సొదారి సురేందర్,సుమలత,రాధిక, స్వాతి, నాగమణి పాల్గొన్నారు.



## లంబాడీ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు

# మంత్రి పదవి ఇవ్వాలి

◆ **లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్**

**భూపాలపల్లి/మహాముత్తారం మార్చి28 నవభూమి:** తెలంగాణా రాష్ట్రంలో 35 లక్షల జనాబా కలిగిన లంబాడి ఎమ్మెల్యేలకు రెండు మంత్రి పదవులు ఇచ్చి లంబాడీల ఆత్మగౌరవన్ని కాపాడాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని లంబాడి త%శీ%డలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.గత ప్రభుత్వాలు లంబాడీలకు మొదటి విడతలోనే మంత్రి పదవులు ఇచ్చి గౌరవించాయని,కానీ ఈ ప్రభుత్వం లంబాడి ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరిస్తుందని వచ్చే మంత్రివర్గ విస్తరణలో లంబాడీలకు రెండు మంత్రిపదవులు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో కులాల వారీగా ఎన్ని మంత్రి పదవులు కేటాయించారో పరిశీలించాలని, అగ్రవర్ణ కులాలకు మంత్రి పదవుల వరద కురిపించారని సామాజికంగా చైతన్యం లేని కులాల వారికి ఎన్ని పదవులు ఇస్తారో పరిశీలించాలని తెలిపారు. సమస్యలను, ప్రాంతాలను, అభివృద్ధి పరచాలని ఉద్యమించే ఉద్యమ నాయకులు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కేటాయించాలని ఉద్యమాలు చేసే దుస్థితి విడ్డూరంగా ఉందని ఈ విధంగా రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నారని పూల్ సింగ్ నాయక్ దుయ్యబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దనే అన్ని మంత్రి పదవులు పెట్టుకుంటే సమాజానికి



ఏమి లాభామో ఆలోచించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో లంబాడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణలో పూర్తి మద్దతు పలికి ఎమ్మెల్యేలను గెలిపిస్తే మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానల పాలు చేస్తున్నారని పూల్ సింగ్ నాయక్ వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు లంబాడీలకు రెండు మంత్రి పదవులు ఇచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు .ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజకుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డెంగీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దపల్లి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ

# కమిషన్ చైర్మన్ సభ్యుల పర్యటన

◆ **ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు**

**మహాముత్తారం మార్చి28 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు మరియు వివిధ రంగాల ప్రభుత్వ పరిశ్రమల అధికారులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు పెద్దపల్లి జిల్లాలో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని అణగారిన వర్గాలు వినియోగించుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు కోరారు. ఎస్సీ,ఎస్టీలు ఉద్యోగులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించే దిశగా ఈనెల29 న, పెద్దపల్లి జిల్లా కేంద్రానికి రానున్నారని, మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా కేంద్రంకు వచ్చే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రేణిగుంట్ల ప్రవీణ్, శ్రీమతి కుసురం నీలాదేవి, రాంబాబు నాయక్, జిల్లా శంకర్ గారితో పాటు డైరెక్టర్ ఉన్నత అధికారులు, పర్యటిస్తున్నారన్నారు, జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆఫ్ పోలీస్,జిల్లాలోని వివిధ ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తారన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు, ప్రజలు, మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకునే అవకాశం ఉందని, జిల్లాలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ఎస్సీ ఎస్టీలు ఈ సమీక్షా సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్



చైర్మన్ సభ్యుల దృష్టికి తీసుకు వెళ్తే సమీక్ష సమావేశంలో పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ఎలాంటి పురోగతి లేనివారు, భూ సమస్య, రుణాల సమస్య ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు సభ్యుల దృష్టికి తీసుకువెళ్తే సమీక్ష సమావేశంలో చర్చించే అవకాశం ఉందని, ఈ గొప్ప సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ ఎస్టీ దళిత అంబేద్కర్ యువజన సంఘాలను, నాయకులను రామగిరి రాజు కోరారు.

## గిరిజనుల జోలికి వస్తే ఊరుకోం

◆ **బీఆర్ఎస్ జిల్లా నాయకులు బానోత్ మహేందర్ నాయక్**

**పాలకుర్తి నవభూమి మార్చి 28** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో బానోత్ చత్రు నాయక్ తన కష్టార్జితంతో ప్లాట్ కొనుకొని ఇల్లు కుంటుండగా,కాంగ్రెస్ నాయకులు గిరిజనుల మీదికి వచ్చి దాడులు చేయడాన్ని ఖండిస్తూ బీఆర్ఎస్ జిల్లా నాయకులు బానోత్ మహేందర్ నాయక్ మండల పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా బానోత్ మహేందర్ నాయక్ మాట్లాడుతూ..బానోత్ చత్రు నాయక్ తన కష్టార్జితంతో ప్లాట్ కొనుకొని ఇల్లు కట్టుకుంటున్నాడు,కాంగ్రెస్ హయాంలో గిరిజనులను ఇండ్లు కూడా కట్టుకొనివ్వరా…? గడ్డపారలు పట్టుకొని గిరిజనుల మీదికి వస్తున్నా, పోలీసులు కేసులు నమోదు చేయట్లేరు.కాంగ్రెస్ నాయకులు గిరిజనుల మీదికి వచ్చి దాడులు చేయడం విడ్డురంగా ఉంది.కాంగ్రెస్ నాయకులు వచ్చి ఇండ్లు కట్టుకొనివ్వకుండా అడ్డు పడుతున్నారని,గిరిజనుల జోలికి వస్తే ఊరుకునేది లేదు కబడ్దార్ అని మహేందర్ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు లకావత్ నాగరాజు, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ ఆర్మీకి ఎంపికైన పంకెన గ్రామ యువకుడు బొచ్చు రాకేష్

## మారుమూల గ్రామం నుండి భారత సరిహద్దుల్లోకి

## నేటి యువతకు ఆదర్శం రాకేష్



**పలిమెల/మహాముత్తారం మార్చి28 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామానికి చెందిన బొచ్చు లక్ష్మయ్య-పుష్పలత దంపతుల కుమారుడు బొచ్చు రాకేష్ ఇటీవలే ప్రకటించిన అగ్నివీర్ ఆర్మీ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి మెరిట్ లిస్టులో ఆర్మీ జనరల్ డ్యూటీ క్యాటగిరిలో ఎంపిక అయ్యాడు. రాకేష్ ప్రస్తుతం హన్మకొండ లోని వాగ్దేవి కాలేజీలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నాడు. ఎన్ సీసీ లో శిక్షణ పొందాడు. రాకేష్ ప్రాథమిక విద్యను పంకెనలో..హైస్కూల్ విద్యను మంథనిలో..కాలేజీ విద్యను కరీంనగర్ లో ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివారు. తమ తల్లిదండ్రులు వ్యవసాయదారులని నిరంతరం కష్టపడుతూ తనను చదివించారని, వారి కృషి వల్లే నేను ఈరోజు ఆర్మీకి ఎంపిక అయ్యానని ఆనందం వ్యక్తం చేశాడు. దేశం కోసం, ధర్మం కోసం సేవ చేయాలనే తన లక్ష్యం నెరవేరిందని అన్నాడు. తల్లిదండ్రులు మాట్లాడుతూ... తమకు ఇద్దరు కొడుకులని పెద్ద కొడుకు ఇంజనీరింగ్ చదివి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడని, చిన్న కొడుకు రాకేష్ ఆర్మీలో ఉద్యోగం సాధించడం చాలా ఆనందంగా ఉందని, అప్పు చేసి, ఎంతో కష్టపడి ఇద్దరిని చదివించామని తమ కష్టానికి ప్రతిఫలం దక్కిందని రాకేష్ తల్లిదండ్రులు ఆనంద భాష్పాలు వ్యక్తం చేశారు. ఆర్మీలో ఉద్యోగం సాధించిన రాకేష్ ను గ్రామస్తులు, బంధువులు, మిత్రులు, గురువులు అభినందించారు. నేటి యువత రాకేష్ ను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగాలు సాధిస్తూ కుటుంబానికి,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామస్తులు అన్నారు.తన విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, అన్నయ్య శ్రీకాంత్ కు, మిత్రులకు, గురువులకు రాకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మల్లూరు ఉన్నత పాఠశాల బై ఫర్గేషన్ ఫైల్ అనుమతి ఇవ్వాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఎల్ రవి

**మంగపేట, మార్చి 28(నవభూమి):** భారత విద్యార్థి పరిషత్ ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం కమలాపురంలో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఎల్ రవి హాజరై మాట్లాడుతూ మంగపేట మండలంలోని మల్లూరు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల బై ఫర్గేషన్ ఫైల్ అధికారులకు గతంలో తెలియజేయడం జరిగింది కానీ గతం నుంచి ఇప్పటివరకు ఆ పాఠశాల బై ఫర్గేషన్ అనుమతి ఇవ్వలేదు అనుమతి ఇవ్వక పేద మధ్యతరగతి విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని వారి డిమాండ్ చేశారు. అధికారులు ఇప్పటికైనా పట్టించుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ములుగు జిల్లాలో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ముందు ( పై) తరగతి విద్యను అభ్యసిస్తూ చదువుకుంటా అని ముందుకు వెళ్తే పాఠశాలలకు అనుమతి ఇవ్వని ప్రభుత్వం అధికారులు కావున ఇప్పటికైనా ములుగు జిల్లా డీఈవో పై విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలింప చేసి జడ్పీహెచ్ఎస్ మల్లూరు ఉన్నత పాఠశాలకు బై ఫర్గేషన్ అనుమతి రాబోయే(2025-26) విద్యాసంవత్సరాల కన్నా ముందు అనుమతి ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుచున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు స్వామి ,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

◆ భారతీయ జనతాపార్టీ మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బొల్లి కొండ సాంబయ్య



**మంగపేట, మార్చి 28(నవభూమి):** మంగపేట మండల కేంద్రంలో,భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని ఇటీవల కాలంలో కాంగ్రెస్ నాయకులు చేపడుతున్నటువంటి సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎలాంటి గ్రామసభలు లేకుండా గ్రామసభ తీర్మానం లేకుండా ప్రజల అభిప్రాయ సేకరణ లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మించవలసిన సిసి రోడ్లు ముఖ్య నేతలు నాయకులు నివసిస్తున్న ప్రాంతాలలోనే వేస్తున్నట్టు స్పష్టమవుతుంది, ఒకే ఇల్లు ఉన్నచోట సీసీ రోడ్లని వేస్తూ ప్రధాన వీధుల్ని కక్షపూర్వకంగా వదిలివేస్తూ వారి జులుం చూపిస్తున్నారు, కొన్ని సంవత్సరాల క్రితం మెటల్ వేయబడ్డా రోడ్లని సైతం విడిచిపెట్టి దుబ్బ నెలలో సిసి రోడ్లు నిర్మిస్తూ వారికి ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారు, పనులను దగ్గర ఉండి పర్యవేక్షించవలసిన అధికారులు నిర్లక్ష్యం వహించడంతోటే ఇదంతా జరుగుతుందని ఆయన అన్నారు,ప్రతిపాదన ఒకచోట పనులు ఒకచోట చేస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు, అక్కరలేని చోట రోడ్లు వేసి కొన్ని కోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తూ 15, 20 సంవత్సరాలు పటిష్టంగా ఉండవలసిన రోడ్లు దుబ్బనెలల్లో వేయటం వల్ల కొన్ని నెలల్లోనే నెర్రలు వారి పాడవటం జరుగుతుంది, ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలను దగ్గరుండి పర్యవేక్షించాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు,కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షులు, రావుల జానకి రావు, సీనియర్ నాయకులు, రామిడి సురేష్ పటేల్ గారు, రామకృష్ణ, సునీల్, సోషల్ మీడియా ఇన్చార్జ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ,అంబేద్కర్‌ల రాజ్యాంగాలను గౌరవించుదాం

◆ మండల కేంద్రంలో జై బాపు,జై భీం,జై సంవిధాన్,అభియాన్ సన్నాహక సమావేశం

◆ ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్

◆ జంగా రాఘవరెడ్డి,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు



**కాటారం,మార్చి 28 నవభూమి ప్రతినిధి:** ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో శుక్రవారం రోజున కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో మంథని నియోజక వర్గము లోని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ మంథని నియోజకవర్గ కో ఆర్డినేటర్ జంగా రాఘవ రెడ్డి,దుద్దిల్ల శ్రీనుబాబు లు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి, దుద్దిల్ల శ్రీనుబాబు లు మాట్లాడుతు... మహాత్మాగాంధీ,అంబేద్కర్ లు వ్రాసిన రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని,ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం కార్యక్రమాలు జరుగు తున్నాయని అన్నారు.జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని పేర్కొన్నారు.జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ మంథని వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపు నిచ్చారు.ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసు కోవాలని,ఈ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణ లో భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం

**మహాముత్తారం మార్చి28 నవభూమి:** ఏఐసీసీ %ఛ% టిపిసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గములో మహాముత్తారం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు..మహాత్మాగాంధీ సిద్ధాంతాలను ,అంబేద్కర్ ను, ఆయన రాసిన రాజ్యాంగాన్ని గౌరవించుకుందమన్నారు. ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంథని వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ఈ నినాదాలు అమలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో అందరూ కలిసి కట్టుగా పనిచేస్తూ కార్యాచరణలో




భాగస్వామ్యం కావాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పథకం: పన్ను చెల్లిస్తే జరిమానా మాఫీ

**మహబూబాబాద్ టౌన్ మార్చి 28 నవభూమి:** జీఎస్టీ (సరుకులు, సేవల పన్ను) అమలులోకి వచ్చిన తొలి మూడు సంవత్సరాలలో (2017-18, 2018-19, 2019-20) పన్ను చెల్లింపుదారులు వివిధ సాంకేతిక సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ సమస్యల వల్ల పన్ను చెల్లింపులలో వ్యత్యాసాలు ఏర్పడ్డాయి. దీనిపై జీఎస్టీ అధికారులు పన్ను మదింపు చేసి, పన్ను, జరిమానా, వడ్డీలతో కూడిన ఉత్తర్వులను జారీ చేశారు. అయితే, పన్ను చెల్లింపుదారుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ప్రకారం, మదింపు చేసిన పన్ను మొత్తాన్ని చెల్లిస్తే, దానిపై విధించిన జరిమానా (పెనాల్టీ), వడ్డీలను మాఫీ చేయనున్నారు. ఈ పథకం 2017-18, 2018-19, 2019-20 సంవత్సరాలకు సంబంధించిన మదింపు ఉత్తర్వులకు వర్తిస్తుంది. అప్పీలేట్ అథారిటీ లేదా కోర్టుల్లో ఛాలెంజ్ చేసిన కేసులకు కూడా ఈ సౌలభ్యం అందుబాటులో ఉంటుంది. అయితే, ఈ నెల 31వ తేదీ (మార్చి 31, 2025) లోపు పన్ను చెల్లించిన వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. పన్ను చెల్లింపుదారులు మార్చి 31, 2025 లోపు పన్ను చెల్లించి, జూన్ 30, 2025 లోపు జీఎస్టీ పోర్టల్ ద్వారా దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుంది. సెంట్రల్ జీఎస్టీ, కస్టమ్స్ ప్రిన్సిపాల్ చీఫ్ కమీషనర్ సందీప్ ప్రకాష్, స్టేట్ జీఎస్టీ కమీషనర్ హరిత ఈ సందర్భంగా మాట్లాడుతూ, పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గడువు ముగియడానికి కేవలం రెండు రోజుల సమయం (మార్చి 31, 2025) మాత్రమే ఉన్నందున, ఆసక్తి ఉన్నవారు వెంటనే పన్ను చెల్లించాలని సూచించారు. పన్ను చెల్లింపు లేదా దరఖాస్తు ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఎదురైనా లేదా మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకున్నా, సంబంధిత జీఎస్టీ అధికారులను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ పథకం ద్వారా అధిక సంఖ్యలో పన్ను చెల్లింపుదారులు లబ్ధి పొందే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మృతుడు గాయాల మధు కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

### అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్.



**పాలకుర్తి నవభూమి మార్చి 28** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన గాయాల మధు (మానసిక వికలాంగుడు) ఇటీవలె అనారోగ్యంతో మృతిచెందగా,బాధిత కుటుంబసభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శుక్రవారం పరామర్శించి, ట్రస్ట్ తరపున సహకారంగా ఉంటామని ధైర్యం చెప్పి, 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు జనరల్ సెక్రటరీ జీడి హరీష్,కోశాధికారి ఒర్రె కుమారస్వామి,ట్రస్ట్ సభ్యులు పెండ్లి భాస్కర్,తాళ్లపెల్లి రత్నాకర్ లు,మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి అధ్యక్షులు గాదేపాక భాస్కర్,మృతుడి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క భావోద్వేగం.. అసలు కారణమిదే..



**మహబూబాబాద్ :** మంత్రి సీతక్క భావోద్వేగానికి గురయ్యారు. తన భర్త, ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాపకుడు కుంజా రాము 20వ వర్ధంతి సభ ఇవాళ(గురువారం) జరిగింది. ఈ సభలో సీతక్క భావోద్వేగానికి గురయ్యారు. అరుణోదయ విమలక్కను హత్తుక్కుని మంత్రి సీతక్క కంటతడి పెట్టుకున్నారు. కొత్తగూడ మండలం మోకాలపల్లి గ్రామంలో ఈ సంఘటన జరిగింది. సీతక్క కంటతడి పెట్టడంతో మంత్రి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఓదార్చారు. అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలమని అన్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

# అయ్యప్పవాడలో ముందస్తు ఉగాది సంబరాలు





**కాటారం,మార్చి 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని అయ్యప్పవాడ లో శుక్రవారం రోజున ఉదయం మహిళలు అందరూ కలిసి ముందస్తుగా ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. అందరూ సేకరించిన సామాగ్రిని పడకంటి అంజలి ఇంటి వద్ద నుండి శ్రీ హర్షిత డిగ్రీ కాలేజ్ వరకు తీసుకు వెళ్లి కాలేజీలో షడ్రుచుల తో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేసి మహిళ లంతా భక్తి శ్రద్ధలతో పాటలు పాడి పూజలు నిర్వహించి అనంతరం ఉగాది పచ్చడి,భక్షాలను అందరూ స్వీకరించారు. ఒకరికి ఒకరు ఉగాది శుబాకాంక్షలు తెలుపు కుంటూ,నృత్యాలు చేస్తూ సందడి చేసారు. ఈ కార్యక్రమం నిర్వహించిన పడకంటి అంజలికి పలువురు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అమ్మగారు దండూరి పద్మ,రామగిరి శ్రీదేవి, లక్కాకుల మాధవి,కుంభం రాజేశ్వరి, పడకంటి అంజలి,కవ్వాల కళ,మొగిలి స్వప్న, సాంబ్రాతి స్వప్న,కలికోట కల్పన,నడిపెల్లి సంధ్య, అయించ లహరి,భీమారపు పద్మ,దారం జ్యోతి, కముటాల రాధ,అందె సంధ్య,సంతోషం సంధ్య, తాటి విజయ,శనిగరం సుజాత,మద్ది సుజాత,మద్ది నీరజ,బీరెల్లి పావని తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ కు,సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరు న నిర్వాహకులు పడకంటి అంజలి - ప్రకాష్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేసారు.

### డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్‌కి

# మంత్రివర్గంలో అవకాశం కల్పించాలి

◆ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన కిషన్ లాల్ రాజ్ పుత్





**మహబూబాబాద్ టౌన్ మార్చి 28 నవభూమి ప్రతినిధి:** విద్యావంతుడు, స్నేహశీలి, మృదుస్వభావి, నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కు మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పించి, బంజారా జాతి మనస్సుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిరస్థాయిగా చెరగని ముద్రగా నిలిచిపోవాలని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా నాయకులు మాలోత్ కిషన్ లాల్ రాజ్ పుత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. 10 సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన నాయకుడు డాక్టర్ రామచంద్ర నాయక్ అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన నాయకుడని, వారికి మంత్రి పదవ ఇస్తే ప్రజల కష్టాలని తీరుతాయని అన్నారు. నిత్యం యువతను ప్రోత్సహిస్తూ, చదువుకున్న యువకులు రాజకీయాలకు రావాలని, ఈ రాజకీయ వ్యవస్థను మార్చాలనే ఉద్దేశంతో యువతకు ప్రాధాన్య ఇచ్చిన నాయకుడు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ అని అన్నారు. 32 లక్షల మంది ఉన్న లంబాడ జాతికి న్యాయం జరగాలంటే నిత్యం జాతి ప్రయోజనాల కోసం కృషి చేసే నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని, తన వైద్య వృత్తిలో స్వయంగా పేదల కష్టాలను చూసి చలించి వారి కష్టాలను తీర్చడానికి రాజకీయంగా అడుగుపెట్టి ప్రతిక్షణం వారికి అండగా నిలిచి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అత్యధిక మెజారిటీతో గెలిచిన ప్రజా నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ అని, అత్యధిక గిరిజనులకు ఉన్న నియోజకవర్గ నుండి గెలిచిన ఎమ్మెల్యే కి మంత్రి పదవి ఇస్తే నేరుగా గిరిజనులకు ఇచ్చినట్టు అవుతుందని రాజ్ పుత్ పేర్కొన్నారు. విద్య, వైద్యం ఆర్థిక అన్ని రంగాల మీద విశేష అవగాహన కలిగిన నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్, రాజకీయ దురంధరుడు అయిన ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన రెడ్యా నాయక్ పై 53000 ఓట్ల పై చిలుకు మెజార్టీ గెలిచిన డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి మంత్రి పదవి ఇస్తే గత ఎన్నో సంవత్సరాలుగా పాలకుల ఆదరణకు నోచుకోక వెనుకబడిపోయిన డోర్నకల్, గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన డోర్నకల్ నియోజకవర్గానికి మంత్రి పదవి ఇచ్చి అభివృద్ధి చేయవలసిందిగా మల్లికార్జున కర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను మాలోత్ కిషన్ లాల్ రాజ్ పుత్ విజ్ఞప్తి చేశారు. డాక్టర్ రామచంద్ర నాయక్ కు మంత్రి పదవి ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



**హనుమకొండ నవభూమి :** మృతుడి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. మండలంలోని పెరుమాండ్లగూడెంలో వర్ధన్నపేట మండల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి మామ దుపెల్లి రాజయ్య గురువారం మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి రాజయ్య పార్థీవదేహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామన్నారు. ఆయన వెంట నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి చందర్ రావు, మాజీ ఎంపీపీ అప్పారావు, మాజీ జడ్పీటీసీ భిక్షపతి, మాజీ సర్పంచులు దుప్పెల్లి కొండయ్య (డీకే), కవాటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపిన కాటారం ముస్లింలు



**కాటారం,మార్చి 28 నవభూమి ప్రతినిధి:**వక్ఫ్ సవరణ బిల్లు 2024 కు నిరసనగా రంజాన్ చివరి శుక్రవారం అల్విదా జుమా నాడు దేశ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు చేతికి నల్లటి బ్యాండ్లు ధరించాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎఐఎంపిఎల్‌బి) పిలుపు మేరకు కాటారం ముస్లింలు శుక్రవారం రోజున మధ్యాహ్నం మస్జిద్ కు నల్లటి బ్యాడ్జీలు ధరించి హాజరయ్యారు.ఈ సందర్భంగా గారేపల్లి మస్జిద్ ప్రెసిడెంట్ షేక్ అమీర్ మాట్లాడుతూ ..ఈ బిల్లు ముస్లింల మసీదులు, ఈద్గాలు,మదర్సాలు, దర్గాలు,ఖాన్కాలు,స్మశాన వాటికలు,ధార్మిక సంస్థలను లాక్కునేందుకు ఉద్దేశించిన కపట కుట్రగా పేర్కొన్నారు.ఈ బిల్లుని వ్యతిరేకించడం దేశంలోని ప్రతి ముస్లిం బాధ్యత అని అన్నారు.జుముఅతుల్ విదా ఉన్నందున మసీదుకు వచ్చే సమయంలో ముస్లింలందరూ నల్లటి బ్యాండ్ ధరించి శాంతియుతంగా,మౌనంగా నిరసన తెలపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు,ముస్లిం సోదరులు,యువత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌పై జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్‌కు పిర్యాదు



**కాటారం,మార్చి 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ నివాసి రామిల్ల రాజబాపు తండ్రి రామిల్ల మల్లయ్య అను కౌలు రైతు ఆత్మహత్య చేసుకోగా,ఎక్స్ గ్రేషియా చెక్కుల పంపిణీ, లిస్టులో జరిగిన అవకతవకల పై భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు గత సోమవారం ప్రజావాణిలో వివరణ అడగగా పూర్తి వివరాలు అర్థమయ్యే విధంగా వెల్లడించాల్సిన కలెక్టర్ రాహుల్ శర్మ మా పట్ల దురుసుగా ప్రవర్తించి అసహనం వ్యక్తం చేశాడు.దానిపై,వారి వ్యవహార శైలిపై, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల విషయంలో ఎక్స్ గ్రేషియా ఇప్పించాల్సిన విషయంలో మాకు న్యాయం చేయాలని బాధితుడు రామిల్ల రాజబాపు జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు కు పిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సూర్య

**మంగపేట, మార్చి 28(నవభూమి):** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు మంగపేట మండల కేంద్రం లో మసీదు నందు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువ నాయకుడు కుంజా సూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్, లేదా రామాధాన్ ఇస్లామీయా చంద్రమాస పంచాంగం నెల పవిత్ర దైవగ్రంథం ఖురాన్ అవతరించింది రమధాన్ మాసంలోని రమదాన్ పండుగకు మరో పేరు ఈద్ ముల్ ఫిత్రా ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రాజకాత్ దానధర్మాలు చేస్తూ ఉంటారు. అదేవిధంగా పండుగ అనేది ఏ మతానికి సంబంధించింది అయినా సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రామదాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మరియు మైనార్టీ సోదరులు,జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### 30 నుంచి శ్రీ సీతారాముల

# కల్యాణ మహోత్సవాలు

**ఖిలావరంగల్, మార్చి 28:** శివనగర్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాయంలో రేపటి (ఆదివారం) నుంచి శ్రీ సీతారామచంద్రస్వామి నవరాత్రోత్సవాలు జరుగుతాయని ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మంచాల కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం శివనగర్‌లోని ఆలయంలో పుష్కరా కాల కుంభాభిషేక మహోత్సవాలు, శ్రీ సీతారాములు కల్యాణ మహోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30వ తేదీన సుప్రబాత, మంగళస్నానం, శ్రీరామనవరాత్రి కలశస్థాపన, ఉగాది పంచాగ శ్రవణం, నవరాత్రి పూజ, 31 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు ప్రతి రోజు నవరాత్ర పూజలు జరుగుతాయన్నారు. అలాగే 6వ తేదీన ఉదయం విశేష పూజలు, 12.5 గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం, సాయంత్రం 6 గంటలకు పల్లకి సేవా, 7వ తేదీన ఉంజలి సేవతో శ్రీ సీతారామచంద్రస్వామి నవరాత్ర మహోత్సవాలు ముగుస్తాయన్నారు.పుష్కరకాల కుంభాభవిషేక మహోత్సవాలు మహాగణపతి, సుబ్రహ్మణ్య, లలీతాదేవి, శవి, పంచముఖ ఆంజనేయ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి వారి పుష్కర కాల కుంభాభిషేక మహోత్సవాలు వచ్చే నెల 2 నుంచి 4వ తేదీ వరకు



జరుగుతాయన్నారు. 2న యాగశాల ప్రవేశం, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురార్పణ, 3వ తేదీన ప్రత్యేక పూజలు, 4వ తేదీన సుబ్రహ్మణ్య, ఆంజనేయ హెూమాలు అనంతరం అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ వేడుకలు శ్రీ దత్త పీఠం ఉత్తరాధికారి దత్త విజయానంద తీర్థస్వామి సమక్షంలో జరుగుతాయన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పన్నెండేళ్లకు ఒక సారి జరిగే పుష్కర కాల కుంభాభిషేక మహోత్సవాలకు హాజరై స్వామి కృపకు పాత్రులకు కావలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి చింతం యాదగిరి, సహాయ కార్యదర్శులు ఆడెపు సాంబమూర్తి, కుడికాల సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు శ్రీరాం రాజేష్, సభ్యులు వడ్నాల సదానందం, రావికంటి అశోక్, బత్తుల నవీన్‌కుమాచ్, మీస సత్యనారాయణ, బండి రమేష్, కుడికాల సురేందర్, టింగిలికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

### కాటారం తహసీల్దార్ నాగరాజు

### తహశీల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో సమావేశం

**కాటారం,మార్చి 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల రెవిన్యూ కార్యాలయంలో శుక్రవారం రోజున మండల రేషన్ డీలర్లతో కాటారం తహసీల్దార్ నాగరాజు సమావేశం ఏర్పాటు చేసారు.రేషన్ డీలర్లకు పలు సూచనలు,సలహాలు ఇస్తూ,కొన్ని హెచ్చరికలు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రేషన్ బియ్యాన్ని పక్క దారి పట్టకుండా చూడాలని,కార్డు హెూల్డర్ లకు సరైన విధంగా పంపిణీ చేయాలని, రేషన్ కార్డు హెూల్డర్ ల నుండి ఎలాంటి పిర్యాదులు రాకుండా సరుకులు పంపిణీ చేయాలని,డీలర్లు రేషన్ షాపు ముందు నేమ్ బోర్డు,టైమ్ టేబుల్ పట్టిక ప్రదర్శించాలని,ప్రతీ డీలరు సమయపాలన పాటించాలని డీలర్లకు తెలియజేసారు.మార్చి నెలలో మండలం లోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లు తమ షాప్ ఆథరైజేషన్ లను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు ,రెవిన్యూ సిబ్బంది,రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.





## చేపల వేటకు వెళ్లి పిల్లి కృష్ణ కాంత్ మృతి



**రాయపర్తి మార్చి 28(నవభూమి)** రాయపర్తి మండల కేంద్రంలోని పిల్లి సత్యనారాయణ స్వరూప కుమారుడు పిల్లి కృష్ణ కాంత్ (29 ) రాయపర్తి మండల కేంద్రంలో 25/ 3 /2025 మంగళవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ఇంటి నుండి చేపల వేటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులందరూ ఆందోళనతో ఆ రోజు నుండి వెతుకుతుండగా ఈరోజు 28/ 3 /2025 ఉదయం 7:30 నిమిషాలకు రాయపర్తి శివారులో నీ రిజర్వాయర్ నుండి వచ్చు నీళ్లలో పిల్లి కృష్ణకాంత్ మృతదేహం తేలియాడుతూ ఉండగా మరియు వలలో చిక్కి ఉండగా రాయపర్తి గ్రామస్తులు పూజారి సాగర్ సన్నాఫ్ రాములు మరియు కావటం ఎలా స్వామి సన్నాఫ్ రామచంద్ర శవాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియపరచగా కుటుంబ సభ్యులు గుర్తించి మా కుమారుడు చాపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించడం జరిగిందని. ఎవరి మీద కూడా అనుమానం లేదని వ్యక్తపరచడం జరిగిందని ఈ కేసును రాయపర్తి ఎస్. హెచ్. ఓ. కొంగ శ్రావణ్ కుమార్ పిల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేయడం. జరిగింది

## రూ.3.40 లక్షలు పలికిన ఏటూరు నాగారం తై బజార్ వేలం పాట

**ఏటూరు (నవభూమి) :** ఏటూరు నాగారం గ్రామపంచాయతీలో శుక్రవారం తై బజార్ వేలం నిర్వహించారు. వేలం పాటలో పలువురు వ్యాపారులు పాల్గొని వేలం దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేశారు. పోటా పోటీగా పాట కొనసాగింది. రూ.2.50 లక్షలకు కురుకు హరికృష్ణ అనే వ్యక్తి గంప చిట్టిని దక్కించుకున్నాడు. గత ఏడాది రూ.1.65 లక్షలకు వెళ్లగా ఈసారి రూ.2.5 లక్షలకు చేరింది.అదేవిధంగా కమేల పాటను కూడా నిర్వహించగా మరో వ్యక్తి రూ.90 వేలకు దక్కించుకున్నాడు. గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం వేలం పాట నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ వేలం పాట ద్వారా గ్రామ పంచాయతీకి రూ.3.5 లక్షల ఆదాయం ఏడాదికి రానుంది. వేలంపాటలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి ఎంపీఓ కుమార్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక

### నియోజక వర్గంలోని ప్రభుత్వంఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### జనగామ ఎమ్మెల్యే పల్లా.రాజేశ్వర్ రెడ్డి




**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 28** ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకనీ జనగామ ఎమ్మెల్యే,పల్లా.రాజేశ్వర్ రెడ్డి అన్నారు.రంజాన్ మాసాన్ని పురస్కరించు కుని జనగామ నియోజక వర్గ స్థాయిలో శుక్రవారం సాయంత్రం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర రెడ్డి, ఆర్డీఓ గోపీరామ్తో కలిసి ఇఫ్తార్ లో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నియమనిష్టలతో ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వ హిస్తారని, వారి ప్రార్ధనలు ఫలించి జిల్లా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఆర్డీఓ గోపిరామ్ మాట్లాడుతూ,అన్ని మతాలకు ప్రభుత్వం సమప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలునిర్వహించడంజరుగుతోందని అన్నారు. అందులో భాగంగానే రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం రంజాన్ మాసం పవిత్రత' ప్రాశస్త్యం గురించి ముస్లిం మత పెద్దలు వివరించారు. ఇఫ్తార్ విందులో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేయి కండ్ల పోచమ్మకు వేల వేల దండాలు.. వైభవంగా బద్ది పోచమ్మ జాతర

**నల్లబెల్లి, నవభూమి** : శివ సత్తుల పూనకాలు, కల్లు కావళ్లు, నెత్తిన బోనాలతో మహిళలు తరలివచ్చారు. బద్ది పోచమ్మ అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బోలోనిపల్లె గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి బద్ది పోచమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. అమ్మవారికి మొక్కులు సమర్పించుకునేందుకు అన్ని జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వస్తారు. అంతేగాక ప్రభ బండ్లు, పలారం బండ్లతో డప్పు సప్పుల మధ్య గొర్రె పొట్టేళ్లను అమ్మవారికి సమర్పించేందుకు తీసుకువస్తూ ఊరేగింపుగా శివ సత్తుల నృత్యాల మధ్య బద్ది పోచమ్మ జాతర అత్యంత కోలాహలంగా జరుగుతుంది.కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా పేరుందిన బద్ది పోచమ్మ తల్లికి భక్తులు ప్రతి ఏటా అమ్మవారికి వేయికళ్ల బోనాలను సమర్పించడం ఇక్కడ ఆనవాయితీ. అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అమ్మవారికి బోనం సమర్పించారు. జాతరలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ సాయిరమణ, ఎస్ఐ గోవర్ధన్ నేతృత్వంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## అన్ని మతాలకు సమప్రాధాన్యత

# కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే
- మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్
- ఎమ్మెల్యే, కడియం శ్రీహరి







**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 28** అన్ని మతాలకు సమ ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నధని మాజీ ఉప ముఖ్య మంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి కొనియాడారు.పవిత్ర రంజాన్ సందర్బంగా ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు సోదరభావాన్నిపెంపోందిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.రంజాన్ మసాన్ని పురస్కరించుకొని రఘునాథపల్లి మండలం ఖిలషాపూర్ రోడ్డులోని కేఎన్ఎన్ ఫంక్షన్ హాల్లో రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాల ముస్లిం సోదరులకు ప్రభుత్వ పక్షాన అధికారికంగా ఏర్పాటు ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొనీ మాట్లాడారు..ఈసందర్బంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ నిర్వహించి ప్రత్యేకప్రార్ధనలు చేశారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్బంగా నియోజక వర్గ%శీ%తో పాటు రాష్ట్రంలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకొనే గొప్ప రంజాన్ పండుగని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ప్రతీ ఒక్కరి కోరికలు నెరవేరాలని అల్లాను ప్రార్ధించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీ లకు పెద్ద పీట వేస్తోందని అన్నారు. రంజాన్ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గంలో అధికారికంగా ఇఫ్తార్ వి%శీ%దులను నిర్వహిస్తోందని, అందులో భాగంగానే శుక్రవారం రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అర్హులైన నిరుపేద ముస్లింలకు ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లిం లకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి కష్టసుఖలలో పాలుపంచుకుంటానని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి మార్చి 28** జనగామ జిల్లా కొడకండ్ల మండలం ,నీలిబండ తండా గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ.. అనేక ప్రభుత్వ కార్యక్రమాలు ఆరు గ్యారంటీల అమలు తోపాటు ఇందిరమ్మ గృహాలను పైలట్ గ్రామంలో మంజూరు చేయడం పట్ల ప్రభుత్వం పనితీరుకు అభివృద్ధికి మరో రూపమని అన్నారు.పైలెట్ గ్రామంలో నీలిబండ తండా గ్రామ పంచాయతీని ఎంపిక చేసి మొదటి విడతలో 46 మంది లబ్ధిదారులను గుర్తించి లబ్ధిదారుల అందరికీ ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం త్వరితగతిన ఏర్పాటు చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.అభివృద్ధి ప్రాజెక్ట్‌లో భాగంగా రెవిన్యూ గ్రామపంచాయతీకి పూర్తిస్థాయిలో రైతు బంధు పంపిణి అయింది అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఒక్కో ఇందిరమ్మ గృహాలకు ఐదు లక్షల రూపాయలు మాత్రమేనని పైలెట్ గ్రామంలో మరో లక్షణ అదనంగా ఇస్తూ 6 లక్షల నిధులను మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నిజం చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. ఈ రోజు గ్రామ అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు దోహదం చేసే చరిత్రాత్మక రోజని అన్నారు. ఈ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసి, ప్రజలకు గృహ భద్రత అందించే దిశగా ప్రభుత్వం కట్టుదిట్టంగా పనిచేస్తోందన్నారు.ప్రగతికి పునాది పడిన ఈ శుక్రవారం రోజు గ్రామప్రజలకు శుభసందర్భమని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మండల ఇంచార్జ్,మండల ముఖ్య నాయకులు, డైరెక్టర్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు,మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న భైరుభార్గవ్

**పాలకుర్తి నవభూమి మార్చి 28** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ముస్లిం చిన్నారులతో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భైరుభార్గవ్, మండల నాయకులు నలమాస రమేష్, పసులాది ప్రశాంత్, గడపురం భాస్కర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

